అన్వేషణ

కప్పగంతుల మల్లికార్జున రావు

లోకం చీకటి ముసుగును కొంచెం కొంచెంగా తొలగించుకొనే ప్రయత్నంలో వుంది. నెలల ప్రాయంలో బిడ్డలా సుకుమారంగా వున్న వెలుగు రేఖలను పొగమంచు మింగేయాలని ప్రయత్నిస్తోంది.

ధనవంతులు, బద్ధకస్తులు తప్ప మిగతా వారు నిద్రలేచి దినకృత్యాలలోకి దిగబడటానికి సన్నాహాలు చేసుకొంటున్నారు. పక్షులు కిలకిలా రావాలు చేస్తున్నాయి.

ఆ మంచును, చీకటిని లెక్కచేయకుండా రంగనాథరావు క్రమబద్ధంగా అడుగులు వేస్తూ పరుగెడుతున్నాడు. అలా ఆయన ఎండనక, వాననక, మంచు అనక సూర్యోదయానికి పూర్వమే అరవై సంవత్సరాలుగా పరుగెడుతూనే వున్నాడు ఆ వ్యాయామంలో ఆయన ఆరోగ్య రహస్యమేకాదు— జీవ రహస్యమూ దాగి వుంది.

పరుగెత్తుట ఆరంభించిన కొత్తల్లో— అంటే పదిహేనేళ్ల వయస్సులో— కాళ్లు రెండూ వుత్సాహంగా, వాడుపుగా, శక్తిమంతంగా పరుగెత్తేవి. వయసుతో పాటు శక్తి, వాడుపు క్షీణించి వుండవచ్చు. కాని వుత్సాహం మాత్రం తగ్గలేదు.

పరుగెడుతూ, రోజూ ఆయన, తన కెదురయ్యే కూరగాయల్ని టౌన్‌కు తీసుకు వెళ్లే కావళ్లవాళ్లను, సైకిళ్లవాళ్లను పలకరిస్తాడు. ప్రకృతి సౌందర్యాన్ని కనులారా చూచి ఆనందిస్తాడు. పక్షులకూతల్ని చెవులారా విని తన్మయత్వం చెందుతాడు

కానీ యివాళ ఆయన మనసు వాటిమీద లగ్నం కాలేదు. కాళ్లల్లో ఆ వుత్సాహంలేదు. మనవరాలు రాత్రి చెప్పిన తన కథ, ఆమె అభ్యర్థన ఆయన చెవుల్లో మారుమోగుతున్నాయి.

'తాతయ్యా. నేనెప్పుడూ ఏమీ అడగలేదు నిన్ను యింకా అడగను కూడా. కాని యీ వొక్క సహాయం చెయ్యి తాతయ్యా నా సంసారాన్ని నిలుపు ప్లీజ్. తాతయ్యా. ప్లీజ్'

ఏటు చూచినా మనవరాలి దీన వదనమే. ప్రకృతిలోని అన్ని చప్పుళ్లూ ఆమె మాటల్లో కల్సిపోతున్నట్లుంది.

రంగనాథరావు మనసు వికలమయింది. కాళ్ళు తోటకూర కాడల్లాగయ్యాయి. పరుగు నాపి వోచోట కూలబడ్డాడు!

* * *

రంగనాథరావు ఒకప్పుడు జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసేడు. వేళకు ఆహారం, నిద్ర, వ్యాయామం, భగవత్ధ్యానం ... వ్యక్తిగతజీవితం ఎంతక్రమబద్ధమో, ఉద్యోగ జీవితంలోనూ ఆయన సేవ అంత క్రమబద్ధంగానూ సాగింది. మహోన్నత ఆదర్శాలు గల ఉపాధ్యాయుడుగా, సేవాతత్పరత గల పాలకుడుగా గొప్పపేరు తెచ్చుకొన్నాడు. రిటైర్ అయ్యేనాటికి ఆయనకి మిగిలిన ఆస్తి అదే.

యిద్దరు కొడుకులు చదువులో ఏకొచ్చారు. ఎక్కడో మంచి వుద్యోగాలే చేస్తున్నారు. తండ్రిని గౌరవిస్తారు. తను దగ్గరికొచ్చి వుండమని ప్రేమతో ఆహ్వానిస్తుంటారు. కొన్నాళ్ళు వాళ్ళవద్ద వున్నాడు కూడా.

కానీ జీవిత విలువలు, జీవిత విధానంలో ఎన్ని మార్పులు? ఎంత వ్యత్యాసం? కొడుకుల యాంత్రిక జీవన సరళిలో యిమడ లేక పోయాడు. వారు ఎన్నుకొన్న విధానం అలాంటిది. దానితో ఘర్షణ పడి ఏంలాభం?

ఊళ్ళోనే కూతురు, అల్లుడు వున్నారు. పెద్దదైన ఒక్కగా నొక్క కూతురిని ఆయన వుద్యోగంలో నుంచి రిటైర్ కాక ముందే ఓ లాయర్కిచ్చి పెళ్ళి చేసేడు.

అల్లుడు భాస్కరరావు స్థితిపరుడే. కానీ చేతికి ఎముకలేని మనిషి. ఆస్తినంతా ధార్మిక కార్యక్రమాలకే వెచ్చించాడు. సంపాదిద్దామన్న ధ్యాస పెద్దగా లేని మనిషి కావటం చేత లాయర్ వృత్తిలో అంతగా ఎక్కిరాలేదు.

రాబడికన్నా ఖర్చు జాస్తి అయి ఆర్థిక విషవలయంలో చిక్కుకొనే తరుణంలో భాస్కరరావు కళ్ళు మూసేడు - హఠాత్తుగా.

'రామా కృష్ణా' అనుకొంటూ శేష జీవితాన్ని ఎక్కడో ప్రశాంతంగా గడిపేయాలనుకొన్న రంగనాథరావు, కూతురు కుటుంబ బాధ్యతలను తీసుకోక తప్పలేదు!

కూతురు శారద చేత మిగిలిన ఆస్తినంతా అమ్మించేసేడు. తీర్చాల్సిన అప్పులు పోగా ఆమెకు మిగిలింది పెద్దగా చెప్పుకోదగ్గ ఆస్తేంకాదు. దాంతో ఆమె పిల్లల్తో తండ్రి పంచ చేరింది.

శారదకు ముగ్గురు పిల్లలు. పెద్దపిల్ల



శాంతి. రెండోవాడు రవి. కడగొట్టు పిల్ల పుష్పమి.

చూస్తుండగానే శాంతి పెళ్ళికి ఎదిగింది.

మనవరాలు పెళ్ళి రంగనాధరావుకు మహా సమస్యే అయింది. కాలభ్రమణంలో వచ్చిన మరికొన్ని విపర్యాలను ఆయన తెల్సుకొన్నాడు.

శాంతి అందగత్తె. చదువుకొంది. అయినా, కట్న కానుకలనేం తక్కువడగ లేదెవ్వరూ. పైగా వుద్యోగం లేదన్న వంకలు పెట్టేరు.

పూర్వం రామాయణ భారత భాగవతాలు చదవగలిగిన స్త్రీలంతా విద్యావంతుల క్రిందే లెక్క. వాళ్ళకి ఏదో తగు మాత్రం కట్నాలు ముట్ట చెప్పి పెళ్ళిళ్ళు చేసే వారు. ఆ తర్వాత డిగ్రీలె విద్యకు కొలమానాలయ్యాయి బోలెడు డబ్బు ఖర్చు పెట్టి డిగ్రీ చదువు, ఆ తర్వాత కట్నాల సంచులు కుమ్మరించి పెళ్ళిళ్ళు చేసేరు. ఇప్పుడు కాబోయ భార్య ఉద్యోగస్తురాలై వుండాలి— కట్నమూ తేవాలి అంటున్నారు

పెళ్ళయ్యాక వుద్యోగం చేసే కండిషన్ మీద సురేంద్ర శాంతిని పెళ్ళి చేసుకొన్నాడు.

సురేంద్ర వుద్యోగం తప్ప ఆస్తిపాస్తులేం లేని మనిషి. శాంతితో పోలిస్తే అందచందాల్లోనూ పెద్దగా మార్కులు సంపాదించుకోలేదు. అయినా కట్నాలకైతేనేం, లాంఛనాల పేరిటైతేనేం, వాళ్ళు రంగనాధం దగ్గర రాబట్టగలిగినంత రాబట్టేరు — నిర్మొహమాటంగా, అదిరించి బెదిరించి!

'అయ్యో! జీవితం మరీ యింత వ్యాపార సరళి అయిపోయిందే!' అనుకొని విచారించటం కన్నా రంగనాధరావు చేయగలిగిందేముంది?

అత్తగారింటికి వెళ్ళిన దగ్గర నుంచి శాంతికి కష్టాలే. అత్త మామ, భర్త 'అది తేలేదు యిది తేలేదు' అని దెప్పి పొడిచేవారు.

అన్ని బాధల్ని ఆ పిల్ల కడుపులోనే దాచుకొంది.

కానీ తమ అసంతృప్తిని అవతల వాళ్ళు కూడా భరించగలగాలిగా? ఆ శక్తి, ఆ సంస్కారం వాళ్ళకు లేదు.

ఫలితంగా శాంతి నిన్నటిరోజు హఠాత్తుగా ఒంటరిగా పుట్టింటి కొచ్చింది.

హఠాత్తుగా ఆమె రాకకు కారణాన్ని ఏ పట్టాన చెప్పలేదు. తల్లి ఎన్నో విధాల అసలు విషయం రాబట్టాలని ప్రయత్నం చేసి విఫలమయింది. ఊహూ... అన్ని ప్రశ్నలకీ కన్నీరే సమాధానం!

ఎవరిదోవన వాళ్ళు పడుకొన్నారన్న మాటే కాని నిద్ర ఎలా పడుతుంది?

రంగనాధం గది తలుపు తట్టిన సవ్వడి. తలుపుతీస్తే కన్నీటితో శాంతి.

'ఏమ్మా శాంతీ? నీ తాతయ్యకు, నీ తల్లికి చెప్పుకోని రహస్యాలేమిటమ్మా? నీ బాధలో మేము బాధ పంచుకోలేమా?'

'రహస్యం ఏమీ లేదు తాతయ్యా. అత్తింటి గొడవలు పుట్టింట చెప్పరాదని, పుట్టింటి గొప్పతనాన్ని అత్తవారింట పొగుడు కోరాదని మీరేకదా చెప్పేరు? అందుకే అత్తింటి వారి విపరీత ధోరణిని మీకు చెప్పటానికి సందేహిస్తున్నాను.'

'చెప్పమ్మా. ఫర్వాలేదు. ఏం చేస్తాం? కాలం అలా వచ్చింది. ఎంత చదువులు చదివినా, ఉద్యోగాల పేరిట ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించిన స్త్రీ పైన బరువులు పెరుగుతున్నాయే కాని తరగటం లేదు. చదవాలి— కట్నం యివ్వాలి. ఉద్యోగం చెయ్యాలి— పిల్లల్ని కనాలి పెంచాలి, భర్తకు వంటలుచేసి పెట్టాలి. స్త్రీకి యిలాంటి స్వాతంత్రం ఎంతవరకు లాభమో నేను వూహించ లేక పోతున్నానమ్మా'.

అలా కొంత మాట్లాడుకొని మనసుని స్వాంతన పర్చుకుని, శాంతి తాతయ్యతో అసలు విషయం చెప్పింది—

'తాతయ్యా. వారికి మన మిచ్చిన కట్నం చాలలేదు. నేను పెళ్ళయ్యాక వుద్యోగం చేసి సంపాదిస్తానన్న ఆశతో వారు నన్ను చేసుకొన్నారట! కానీ నేనేం చెయ్యను తాతయ్యా? నాకు వుద్యోగం వస్తే నేను చెయ్యనన్నానా? ఉద్యోగం నేనే సంపాదించుకోవాలిట ఉద్యోగం సంపాదించి పెడ్తామని పెళ్ళికి ముందు వాళ్ళనలేదట. అలా ఉద్యోగం సంపాదించి పెట్టే లెక్కనయితే కట్నం డబ్బు మూడింతలు అడిగే వాళ్ళట. ఉద్యోగం కోసం నేను నాకు చాతనయిన ప్రయత్నాలు చాలా చేసేను తాతయ్యా. లాభం లేక పోయింది. ఆఖరికి మొన్ని మధ్య మా అత్త గారికి ఓ గొప్ప ఆలోచన వచ్చింది. అన్ని బిజినెస్సులలోకి యిప్పుడు స్కూళ్ల బిజినెస్సు ఖాయంగా లాభాలు తెచ్చిపెడుతుందిట. అంచేత ఆ బిజినెస్సును నన్ను స్వయంగా చేయమంది. 'ఎలాగైన డియీవో మనవరాలువిగా?' అందామె ఎగతాళిగా'

'అంటే? నువ్వు స్కూలు స్థాపించి నడుపుతావా?'

'అవును తాతయ్యా. స్కూలు నా పేరిట స్థాపించబడాలిట. కాని మీరు డియీవోగా పనిచేసి రిటైరయ్యారు కదా? అంచేత దాని మేనేజ్‌మెంట్ అంతా మీరు చెయ్యాలిట! మీకు అధికారుల్లో పలుకుబడి వుంటుంది కనుక దాన్ని వుపయోగించి స్కూలు రికగ్నిషన్, గ్రాంటులు సంపాదించాలిట.



'యీ వయసులో మిమ్మల్ని మళ్ళీ ఆ వుద్యోగం జంఝాటంలోకి దించటం నాకు యిష్టం లేదు తాతయ్యా. మీరు వుద్యోగం చేసే నాటికి నేను పుట్టకపోయినా, వుద్యోగం చేసే రోజుల్లో మీరెంత నిజాయతీపరులో, నిక్కచ్చి మనిషియో నేను అమ్మ ద్వారా, నాన్న ద్వారా విన్నాను తాతయ్యా. అందుకే వారి ప్రతిపాదనను నేను ఆమోదించలేదు. కానీ వారు నన్ను శారీరకంగానే కాక మానసికంగా కూడా చిత్రహింసలు పెడ్తున్నారు తాతయ్యా వారిని సంతృప్తి పరచటానికి నేను స్కూలు పెట్టక తప్పదు తాతయ్యా. ఎప్పుడో మీరు సంపాదించుకొన్న మంచి పేరును యిప్పుడు నా కోసం దుర్వినియోగం చెయ్యక తప్పదు. విద్య బిజినెస్సు చేసి నేను ధనాన్ని సంపాదించక తప్పదు. లేని పక్షంలో నా సంసారం బజారు పాలవుతుంది. అదీ తెలుగు మీడియం స్కూలుకాదు. ఇంగ్లీషు మీడియం కాన్వెంటు స్కూలు తాతయ్యా

తాతయ్యా, నేను ఎప్పుడూ ఏమీ అడగలేదు నిన్ను. యింక అడగను కూడా. కానీ యీ వొక్క సహాయం చెయ్యి తాతయ్యా. నా సంసారాన్ని నిలుపు, ప్లీజ్. తాతయ్యా ప్లీజ్'

* * *

రంగనాథం చాలా సేపు ఆలోచించాడు.

తాను జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసే రోజుల్లో అర్హులైనవారికి సహాయం చేసేడు కానీ, ఎవరి నుంచి చిన్న మెత్తు సహాయాన్ని అర్థించలేదు. అందుకే తనకు యీ నాటికీ యీ విద్యాశాఖలో వో గౌరవం, గుర్తింపు వున్నాయి.

యీనాడు అధికారులుగా వున్న వాళ్లంతా వొకప్పుడు తన వద్ద పని చేసిన వాళ్లో, లేక తను వుద్యోగాలు యిచ్చిన వారే

తను కోరితే ఏ పనినీ కాదనరు. కానీ అలా తన వ్యక్తిగత లాభం కొరకు కోరటం ఏంత వరకు సమంజసం ? అందులో శాంతికి టీచరకు కావటానికి కావల్సిన అర్హతే లేదు. పైగా వారు స్కూలు పెట్టాలను కొంటున్నది దేని కోసం ? విద్యాదానం చెయ్యటానికా ? ఊహు. వ్యాపారం కొరకు ! విద్యతో వ్యాపారం ? ఎంతటి హైన్య స్థితి !

ఆయన మనసు, జన్మజన్మల సంస్కారం, అందుకు అంగీకరించలేదు. కానీ అంగీకరించకపోతే వో ఆడపిల్ల సంసారం అన్యాయమవుతుందే ?

అన్వేషణ

"అమ్మా శాంతి. స్కూల్లో టీచరుగా పని చెయ్యటానికి తగు అర్హతలేని నువ్వు స్కూలు స్థాపిస్తాననటం సమంజసం కాదు. అంచేత నేను నువ్వు కోరినట్టు 'ఇంగ్లీషు మీడియం స్కూలు, స్థాపిస్తాను. అలాంటి బిజినెస్ పద్ధతులకు, షో బిజినెస్సులకు నేను వ్యతిరేకం అని నీకు తెల్సు. కాని నీ భవిష్యత్తు కోసం నేను చేయక తప్పేలా లేదు. నువ్వు యీలోగా టయినింగ్‌కా. అప్పుడు స్కూలు మేనేజ్‌మెంట్ నీకు బదిలీ చేయిస్తాను."

'అలాగే తాతయ్యా. ఎలాగోలాగు ఆ స్కూలుకు రికగ్నిషన్ సంపాదించి పెడ్తే చాలు మిగతా విషయాలు మా మామగారు అత్తగారు, మావారు చూచుకొంటారు.'

* * *

తగు డాక్యుమెంట్లు అన్నీ తయారు చేసుకొని ఎండలో నడిచి జిల్లా విద్యాశాఖాధికారి

కంప్యూటర్లతో కార్టూన్ చిత్రాలు

జపానులో, కంప్యూటర్లతో కార్టూన్ చిత్రాలను తయారుచేసే కొత్త పద్ధతిని రూపొందించారు. దీనివలన నిర్మాణంలో ఖర్చులు బాగా తగ్గగలవు. చిత్రాల నాణ్యత కూడా గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం దీనిని విదేశాలకు ఎగుమతి చేయాలని ఆలోచిస్తున్నారు. జపాను వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా దీనిని ఆమోదించింది. జపానులో చలనచిత్రోత్సవాలను నిర్వహించాలని యోచిస్తున్నారు. కొంతకాలం క్రితం జపాను దేశం "ఆస్ట్రోబాయ్" అనే చిత్రాన్ని ఎగుమతి చేసింది. అప్పటి నుండి ఇటువంటి చిత్రాలకు మంచి గిరాకీ ఏర్పడింది. జపానులోని కంప్యూటరు గ్రాఫిక్స్ లిమిటెడ్ కంపెనీ వారు, టోక్యో విశ్వవిద్యాలయం, న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారి సహకారంతో ఈ పద్ధతిని రూపొందించారు.

ఆఫీసు చేరుకొన్నాడు రంగనాథరావు. ఎప్పటివో గుర్తులు. ఆ ఆఫీసులో ఆయన జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసేడు

'లచ్చారావు, జిల్లా విద్యాశాఖాధికారి'

పేరు మార్పు అదే గది - అదేబోర్డు !

కొండయ్య ఎవరితోనో మాట్లాడుతున్నాడు కొంచెం వొళ్లు చేసేడు టెర్లిన్ బట్టలు వేసుకొని, గోల్డ్ చైన్ గడియారంతో ట్రిమ్‌గా వున్నాడు.

కొండయ్యకు తను వుద్యోగం యిచ్చిన రోజు గుర్తుకొచ్చింది. అప్పట్లో సన్నగా, పీలగా, చిదబట్టలతో వుండేవాడు తను వాడికి శుభ్రంగా వుండమని డబ్బులిచ్చేవాడు. ఆనాడు వాడి మెళ్లో డవాలా బంట్రోతు బిళ్ల పట్టాకు బిగించినది వేలాడుతుండేది. యీ నాడు మెడలో బరువైన బంగారు చైను వేలాడుతుంది.

'కొండయ్యా'

'ఎవరయ్యా ? అయ్యగారు లేరు. నాలుగు రోజుల దాకా రారు.' వచ్చిన మనిషిని వెనక్కి తిరిగి చూడకైనా చూడకుండా అనేసి తన మాటల్లో మునిగిపోయాడు.

'బాగున్నావా కొండయ్యా ?'

ఆ కుశల ప్రశ్నకు వెనక్కి తిరిగి చూచి 'మీరా అండి బాబూ. చూడలేదు చూచా కూడా వెంటనే గుర్తు పట్టలేకపోయాను'

కొండయ్య ద్వారా ఆ ఆఫీసులో పనిచేసే వాళ్ళ వివరాలు తెల్సుకొన్నాడు. వొక్క హెడ్ క్లర్క్, లచ్చారావు తప్ప ఆ ఆఫీసులో ఆయనకి తెల్సిన వాళ్లెవరూ లేరు.

హెడ్‌క్లర్క్ ఫస్టు అపాయింట్‌మెంట్ రంగనాథం దగ్గరే. యిక యిప్పటి డియీవో లచ్చారావు అప్పట్లో డిప్యూటీ ఇన్‌స్పెక్టరు. ఎలిమెంటరీస్కూలు టీచరను పదీపరక్కూ వేధించుకు తినేవాడు. ఆడ టీచర్లు కాస్త ఎర్రగా బుర్రగా కన్పిస్తే చాలు తిక్కరేగేది. తనకతని ప్రవర్తన మీద కంప్లయింట్స్ వస్తే ఆ రోజుల్లో విచారణ చేసి అవి నిజమని నిరూపితమయ్యాక స్వయంగా పిల్చి చీవాట్లు వేసి పొట్టమీద కొట్టటం యిష్టంలేక వార్నింగ్‌తో వదిలేసేడు.

లచ్చారావుకు వో వుత్తరం వ్రాసి అప్లికేషన్‌తో పాటు దాన్ని కూడా కొండయ్యకిచ్చాడు— లచ్చారావు వచ్చాక యిమ్మని.

'అలాగేనయ్యా. మీ పని అవుతుందండయ్యా' అంటూ నసిగేడు

కొండయ్య. ఆ నసుగుడు అర్థం తెల్సుకొనే శక్తి రంగనాథరావు కెక్కడిది ?

* * *

నెలె నా రికగ్నిషన్ విషయంలో ఏ వర్తమానం రాలేదు. యీలోగా శాంతి తన అత్తగారు యింటి ముందు 'శారదా విద్యా కేంద్రం' అన్న బోర్డు కట్టించేసి పిల్లల్ని అడ్మిట్ కూడా చేసేసు కొంటున్నదని రాసింది. అది యిల్లీగల్ కానీ ఏంచెయ్యటం ?

లచ్చారావు రికగ్నిషన్ ఆర్డరు పంపటానికి యింత జాప్యం ఎందుకు చేస్తున్నట్లు ? డాక్యుమెంట్సన్నీ సక్రమంగానే వున్నాయే ?

రంగనాథంగారు ఆఫీసుకెళ్లేసరికి లచ్చారావు ఆఫీసురూమ్‌లోనే వున్నాడు.

'అయ్యగారితో చెప్తానయ్యా' కొండయ్య లోపలికెళ్లాడు.

'కూర్చోండయ్యా. పిలుస్తామన్నారు'

రూమ్ బయట బల్లమీద కూర్చున్నాడు రంగనాథరావు.

ఏమిటంత పని ? ఎంత పని అవుతే మాత్రం విజిటర్స్‌కి మర్యాద యివ్వవద్దా ?

మధ్యాహ్నం లంచికి ముందు పిలుపొచ్చింది లచ్చారావు నుండి. రంగనాథరావు ఆశించి నట్లు లచ్చారావు ఆయన్ని రిసీవ్ చేసుకోలేదు.

'యీ విజిటర్స్‌తో చచ్చి పోతున్నామండీ. ప్రతి పనికీ కాగితం పెట్టే పెట్టగానే దాని వెంట పరుగెత్తు కొస్తుంటారు' అంటూ బెల్లు కొట్టేడు.

గుమస్తానో, హెడ్‌క్లర్కునో పిల్చి ఫైలు తీసుకురమ్మంటాడని ఆశించాడు రంగనాథరావు.

''చూడు కొండయ్యా వీరెప్పుడో మన ఆఫీసులో పని చేసేమంటున్నారు నాకు గుర్తులేదనుకో. అయినా మనం సహాయం చెయ్యాలి కదా ? వీరిని 'ఏటూ' గుమాస్తా దగ్గరికి తీసుకెళ్లు'

రంగనాథరావుకు బాధవేసింది. ఏడుపొచ్చినట్లయింది కోపం వచ్చింది. పళ్లు బిగుసుకొన్నాయి.

తన దగ్గర పనిచేసిన వ్యక్తి ఆ కుర్చీలో కూర్చోగానే ఎంత అహంకరించి మాట్లాడుతున్నాడు ? వొకప్పటి డిఁయీవోతోనే అలా మాట్లాడే వ్యక్తి యిక సామాన్య మానవుల పట్ల ఎలా ప్రవర్తిస్తాడు ?

విజిటర్స్ వస్తే తాను ఎంత మర్యాదగా మాట్లాడేవాడు ? వాడి కష్ట సుఖాలు విని రూలు పొజిషన్ వివరించి చెప్పటం పోనిచ్చి గుమాస్తా వద్దకు పంపుతాడా ? గుమాస్తా మీద ప్రతిదానికీ డిపెండ్ అయ్యే ఆఫీసరూ వో ఆఫీసరేనా ?

'రండయ్యా'

ఏటూ క్లర్కు పాతికేళ్లన్నాలేని యువకుడు. సిగరెట్టు తాగుతూ వారపత్రిక చదువుతున్నాడు— కుర్చీలో ఓరగిలపడి కూర్చొని పైన సీలింగ్‌ఫేను గిర్రున తిరుగుతోంది రెండు ట్యూబ్‌లైట్లు ఆ గదిలో వెలుగుతున్నాయి.

ఎంత ఇన్‌డిసిప్లెన్ ? ఎంత పరువు తక్కువపని ?

తన రోజుల్లో అలా ఎవరైనా ప్రవర్తిస్తే ముందు సస్పెండ్ చేసి ఆ తర్వాత డిస్మిస్ చేసే వాడు

'ఏంటిసార్ ? ఏం కావాలి ? భారత భాగవత రామాయణాలు చెప్పవద్దు. రికగ్నిషనా ? గ్రాంటా ?'

'రికగ్నిషన్'

'బిల్డింగ్, మేస్టర్లు వున్న స్కూలా ? లేక పేపరు స్కూలా ? దేని పద్ధతి దానికుంది. తెల్సుగా మీకు ? రాత్రి వెంకటేశ్వరా బార్‌కు రండి మాట్లాడు కుందాం సరిగ్గా ఏడుగంటలకి. నౌ. యూ కెన్ గో. సీరియల్ మంచి రసపట్టులో వుంది.'

రంగనాథరావుకి కోపం కట్టలు తెంచుకొంది. అయినా నిగ్రహించుకున్నాడు.

'బాబూ. నువ్వింకా పాతికేళ్ళా నిండని కుర్రాడివి. నేను యీ ఆఫీసులో డిఁయీవోగా పనిచేసి రిటైరయిన వాడిని. నీధోరణి నాకేం నచ్చలేదు. అది నీకూ మంచిది కాదు. దేశానికీ మంచిదికాదు.'

'ఆగండాగండి మాస్టరుగారూ. అందుకే భారత భాగవత రామాయణాలు మాటాడ వద్దన్నాను. ముందు మీకు రికగ్నిషన్ కావాలో అక్కర్లేదో తెల్సుకొని ఆ తర్వాత పురాణ పఠనం చేయండి. ఆ ఫ ట ర ల్ రిటైర్డ్ డిఁయీవోనా మీరు ? అంత మాత్రానికే వణికిపోవాలను కొంటున్నారా ? నేను ఎవరో, ఎంత డబ్బిచ్చి యీ గుమస్తా పోస్ట్‌ను కొనుక్కొన్నానో మీకు చెప్పేద్దామనే వుంది. కానీ ముసలోడివి కదా ? గుండాగి చస్తావని జాలేసి చెప్పటం లేదు. సో— మై డియర్ వోల్డ్‌మేన్. రికగ్నిషన్ కావాలను కొంటే బార్‌లో కలవ్వండి. లేదనుకోండి, రికగ్నిషన్ విషయం మర్చిపోండి యిది మన ఫైనల్ జెడ్జిమెంట్. దీనికి ఏ కోర్టుకు పోయినా అప్పీల్ వుండదు. కొండయ్యా— ముసలాడిని బయటికి స్టంపెయ్యి. అన్నట్లు వోల్డ్‌మేన్— నువ్వా సరే వొట్టి వెర్రిబాగుల వాడిలా వున్నావు పార్టీ యివ్వటానికి నిన్ను బార్‌కు రమ్మని పిలవటం లేదు; కమ్ ప్రిపేర్డ్. కొండయ్యా- వివరాలు చెప్పి పంపు'

కొండయ్య వెంట ఎలా బయటికొచ్చాడో రంగనాథరావుకు తెలియదు. బయట ఎండ మండి పోతోంది.

'బాబూ. ఏటూ క్లర్కు బాబూగారంటే ఏవరనుకొన్నారు ? డిఁయీవో లచ్చారావు గార్ని సస్పెండ్ చేస్తే తిరిగి వారంలోగా



లంచంకేసు మాఫీ చేయించి వుద్యోగం వేయించిన పవర్‌ఫుల్ మేన్. జిల్లా పరిషత్ ఛైర్మన్ బావమరిదిగారికి సాయానా మేనల్లుడు. అరితో గొడవలెందుకుగ్గానియ్యండి, మీరు బ్రాందీషాపుల కెళ్ళకుండా పనయ్యేలా నేను చూస్తాగా? కాని రేటుల్లో మాత్రం మార్పుండదు. ముందే చెప్తున్నాను సార్'

కొండయ్య యింకా ఏమో చెప్తున్నాడు. రంగనాధరావు చెవిలోకి అవేమీ దూరలేదు. వేరుగా డియూవో లచ్చారావు గదిలోకి వెళ్ళేడు.

'మిస్టర్ లచ్చారావ్. యిది ఆఫీసా? బదిలీ దొడ్డా? అవినీతి కేంద్రమా? మీ ఏటూ క్లర్క్‌కు వ్యతిరేకంగా నేను కంప్లయింట్ యివ్వాలనుకొంటున్నాను.'

'ఏటూ క్లర్క్ మీద కంప్లయింటా? అతనంతటి హానెస్ట్ వుద్యోగి, సిన్సియర్ క్లర్క్, సౌండ్ ప్రిన్సిపుల్స్ వున్న వ్యక్తులు యీ ప్రపంచంలో నాకు తెల్సి ఎవరూ లేరండీ. హీ యీజ్ ది ప్రౌడ్ ఆఫ్ మై ఆఫీస్. నో నో. హి యీజ్ ది ప్రౌడ్ ఆఫ్ ది నేషన్. మీరేదో పొరపాటు పడివుంటారు.'

అన్వేషణ

'నేను కాదు. మీరు పొరపాటు పడుతున్నారు. ముందునాకో కాగితం యివ్వండి'

'కాగితమా? అంటే కాగితాల్ని అమ్ముతామను కొంటున్నారా యిక్కడ? అసలు మా ఆఫీసులో కాగితాలు వున్నయ్యా? కాగితాల మీద పనులు చేయమండీ మేము. మ్యూచ్యువల్ అండర్‌స్టేండింగ్. అయినామీరు అడిగేరు కనుక తెప్పిస్తానుండండి' అంటూ కొండయ్యను పిల్చి ఏదో చెప్పి పంపేడు.

కొండయ్య రంగనాధరావు పెట్టిన రిక్వెషన్ కాగితాలతో వచ్చాడు

'యివి మీరిచ్చిన కాగితాలే. మీ ఫైలే యిది. ఆ కాగితాలు మీకే యిస్తాం. కానీ అలా కాదు కంప్లయింట్ యిస్తానన్నారుగా?'

కొండయ్య అగ్గిపుల్ల వెలిగించాడు ఫైలుకు.

'మిస్సింగ్ ఫైల్'. అయినా ఫర్వాలేదు. మీ ఫైలు బూడిదను హాయిగా జేబులో వేసుకు పొండి'

రంగనాధరావుగారికి హఠాత్తుగా వృద్ధాప్యం వచ్చినట్లయింది. యిదంతా కలా? మాయా? భ్రమా? లేక దుష్టసత్యమా?

బయటికొచ్చాడు.

'బాబూ. మీ కోసం చాలా వెయిట్‌చేస్తే చేశాను. ఎర్నింగ్స్‌లాస్. నా మామూలు యివ్వండి సార్. ఎంత? జస్ట్ ఎ హండ్రెడ్ రూపీస్ సార్!'

కొండయ్య చెయ్యి చాచేడు. ఆ చెయ్యి వెయ్యి— లక్ష— కోటి చేతులై అతనిని చుట్టుముట్టింది.

భూతాల చేతులవి. భస్మాసురహస్తాలు! నారాయణుడేడీ? సాంబశివుడిలా భయంతో రంగనాధరావు పరుగెత్తసాగాడు. కానీ వుదయంపూట వ్యాయామం కోసం చేసే పరుగు కాదది. అన్వేషణ! దుష్ట శిక్షకుల కోసం శిష్ట రక్షకుల కోసం చేసే అన్వేషణ!

మిట్ట మధ్యాహ్నం, మండుటెండలో ఆరంభమయిన ఆ పరుగు ఆగేదెన్నడో? భస్మాసురహస్తాలు అంతర్థానమయ్యేదెన్నాడో? ఆ అన్వేషకుడికి విశ్రాంతి ఎన్నడో?

S.S.M. ప్రోసెసింగ్ మిల్స్

స్థాపితం–1968
వీణా ఎంబ్రాయిడరీస్ గ్రూప్
కొమారపాళ్యం-638 183 (సేలం జిల్లా, తమిళనాడు)

వస్త్రముల ప్రోసెసింగ్ మిల్లులలో అగ్రగణ్యులైన ఎస్.ఎస్.ఎమ్. ప్రోసెసింగ్ మిల్స్‌వారు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లు కోరుతున్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంవత్సరానికి
అధిక వడ్డీ

18%

వరకు
(ప్రతినెలా చెల్లించబడును)

MAC/SSM/8-TEL

ఇంకా ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ల పథకం క్రింద కాలాంతమున చెల్లించబడు వడ్డీ వివరం:

డిపాజిట్లు రూ॥లు	కాల పరిమితి సం॥లు	వడ్డీ రూ॥లు	అసలు వడ్డీ మొత్తము రూ॥లు	సంవత్సరానికి సామాన్య వడ్డీ శాతం
1000	3	600	1600	20%
1000	4	840	1840	21%
1000	5	1100	2100	22%

అంగీకరింపబడు కనీసపు డిపాజిట్టు రూ. 1000/- లేక రూ. 1000/-ల ద్విగుణీకృత సంఖ్యలలో.

ఫిక్స్‌డ్ డిపాజిట్ల పథకంను గురించి వివరములకు ఈ క్రింద వ్రాసిన అడ్రసుదారిని కూడ సంప్రదించవచ్చును.
గోలి వెంకటేశ్వరరావు, 141, వస్త్రలత, విజయవాడ-1.